## కొత్తపేటలో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు.





**బయ్యారం/,జూన్ 15.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో అపర చాణక్యుడు,పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తెలంగాణ ప్రజల సమస్యపై గళమెత్తి,తెలంగాణ ప్రజా పాలనకు దోహదపడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు కేక్,స్వీట్లను పంపిణీ చేశారు. భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళు జీవించాలని,ఉపముఖ్యమంత్రి కాకుండా ఇంకా ఉన్నత స్థాయి పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటున్నట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుబోతుల రామ్మూర్తి,భూక్య శీను, రాంబాబు,బాలరాజు,ప్రశాంత్,సురేష్, రాజు,భద్రం,సతీష్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ మృతికి మార్నేని నివాళి



**వర్ధన్నపేట/ జూన్ 15(జర్నలిస్ట్ వార్త);**మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన నాంపల్లి లక్ష్మణ్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సోమవారం కట్ర్యాల గ్రామానికి చేరుకుని, లక్ష్మణ్ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్, నాయకులు యాకుబ్ రెడ్డి, మధు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## టాస్క్ ఫోర్స్ తనిఖీలు - నాసిరకం ఐస్‌క్రీమ్ స్వాధీనం



**ఖిల్లా వరంగల్/ జూన్ 15(జర్నలిస్ట్ వార్త);** ఖిల్లా వరంగల్ మండలం సత్యసాయినగర్‌లో టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన భారీ నాసిరకం ఐస్‌క్రీమ్ నిల్వలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం సత్యసాయినగర్‌లోని ఒక స్థావరంపై దాడి చేసి, సుమారు ₹30,690 విలువైన ఐస్‌క్రీమ్ స్టాక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఈ ఐస్‌క్రీంలను తయారు చేసి నిల్వ ఉంచినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పట్టుబడిన నాసిరకం నిల్వలతో పాటు, దీనికి బాధ్యుడైన కన్హయ్య లాల్ జాట్‌ను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు మరియు కేసు నమోదు నిమిత్తం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న స్టాక్‌ను మామునూరు పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే ఇలాంటి నకిలీ, నాసిరకం తయారీ కేంద్రాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# టాస్క్ ఫోర్స్ దాడి

### గడువు ముగిసిన పురుగుమందులు స్వాధీనం



**ఐనవోలు/జూన్ 15(జర్నలిస్ట్ వార్త);** ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలోని బిస్మిల్లా ఆగ్రో ఏజెన్సీ'పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు నిర్వహించిన ఈ సోదాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన) పురుగుమందులను అధికారులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం. సదరు ఏజెన్సీలో రైతులను మోసం చేస్తూ విక్రయానికి సిద్ధంగా ఉంచిన సుమారు ₹20,145 విలువైన గడువు ముగిసిన పురుగుమందుల నిల్వలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ అక్రమ నిల్వలకు బాధ్యుడైన షాపు యజమాని అజీమోద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు, కేసు నమోదు నిమిత్తం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న పురుగుమందుల స్టాక్‌ను జఫ్ఫరగఢ్ పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. నకిలీ, గడువు ముగిసిన పురుగుమందులు అమ్మి రైతులను నష్టపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం





**వర్ధన్నపేట/జూన్ 15(జర్నలిస్ట్ వార్త);** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి, మాట్లాడారు. పేద విద్యార్థులు ఉదయం ఆకలితో కాకుండా, ఉత్సాహంగా చదువుకోవాలనే సంకల్పంతో సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ఈ పథకం తెచ్చారన్నారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో అందించే అల్పాహారం నాణ్యత, పరిశుభ్రత విషయంలో అధికారులు రాజీ పడకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, కిమిలి, దేవేందర్, వాణి, ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఎన్. రవీందర్, పి. వేణు, సాంబయ్య, నాయకులు రాజేందర్, కిమా నాయక్, కుమారస్వామి, రాంచంద్రరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభం







**వర్ధన్నపేట/జూన్ 15(జర్నలిస్ట్ వార్త);** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' ఆమె సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయాన్నే అల్పాహారం అందించేలా ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నూతన విద్యా సంవత్సరం సందర్భంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్ర రాజు, గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు మెంబర్ గోలి సుధాకర్, బాలల కమిటీ సభ్యులు మహమ్మద్ జాఫర్ మియా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్రావు, మరిపట్ల బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు దూరమైన వారిని బడిలో చేర్పించాలి

### గో టు విలేజ్ విద్యా ప్రాముఖ్యతను గుర్తించాలి



**వర్ధన్నపేట/జూన్ 15(జర్నలిస్ట్ వార్త);** మండలంలోని బండౌతపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాజన సోషలిస్ట్ పార్టీ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామంలోని మాదిగ సామాజిక వర్గ ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట మండల ఇన్‌ఛార్జ్ జిల్లా ధర్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాదిగ ఉపకులాలు, పేద ప్రజల అభివృద్ధి కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చదువు ప్రాముఖ్యతను గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను ఉన్నతంగా చదివించడంతో పాటు, వివిధ ఆర్థిక, సామాజిక కారణాల వల్ల చదువు మధ్యలో ఆపేసిన వారిని గుర్తించి తిరిగి బడిలో చేర్పించేలా తల్లిదండ్రులు, యువత చొరవ చూపాలని కోరారు, రాబోయే జూలై 7వ తేదీన నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నీలి జెండాలను ఘనంగా ఆవిష్కరించి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పీ మండల అధ్యక్షుడు ముత్యాల మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చాడా కరుణాకర్ మాదిగ అంబేద్కర్ నగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిటూరి రాజు మాదిగ, మునిగాల రాములు మాదిగ, బండ అవతాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కలకోట్ల రాజు మాదిగ, స్థానిక సంఘాల నేతలు, గ్రామ యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్.

### -సపవత్ సరస్వతి రాందాస్ నాయక్. -తొలి రోజే పుస్తకాలు,నోట్‌బుక్స్ అందజేత.






**బయ్యారం/,జూన్ 15.(జర్నలిస్ట్ వార్త)** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బయ్యారం మండలం సింగారం ఎంపి యుపియస్ పాఠశాల విద్యార్థుల సందడితో కళకళలాడింది. 2026-27 విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులను సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలోత్ శంకర్,స్కూల్ చైర్మన్ గుగులోత్ స్వరూప రాణి,ఉప సర్పంచ్ చుంచు మమత,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,గుగులోత్ బద్రు నాయక్,సపవట్ అనిత,కొత్తపల్లి సీతారాములు,మాజీ ఎంపీటీసీ,పాఠశాల ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## : తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం/, జూన్ 15 (జర్నలిస్ట్ వార్త):**
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి భట్టి? (సరిచూడాలి) కాదు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.
సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా చెక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఖరీదైన కార్పొరేట్ వైద్య సేవల భారాన్ని భరించలేని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం గొప్ప ఊరటనిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




**తల్లాడ,/ జూన్ 15 (జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గొడుగునూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, రాష్ట్ర ఏర్పాటులోనూ భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ మంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రివర్గ సహకారంతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఖమ్మం జిల్లాకు అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతోందన్నారు. భట్టి విక్రమార్క ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ గోవిందు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ముక్కర ప్రసాద్, కంచపోగు వెంకటేశ్వర్లు, వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, మారెళ్ల మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, సామినేని రామప్పారావు, దుండేటి వీరారెడ్డి, షేక్ ఇమామ్ సాహెబ్, వెంకటనారాయణరెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు (ఎస్సీ సెల్), వేమిశెట్టి నాగన్న, కోసూరి వెంకటేశ్వర్లు, రావుల గోపి గౌడ్, కటికి కిరణ్, మల్లవరం సర్పంచ్, భూక్యా అంజయ్య (ఎస్టీ సెల్), నాగేశ్వరరావు, అన్నేం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

## : కలెక్టర్ దివాకర్ టీఎస్



**ఖమ్మం, /జూన్ 15 (జర్నలిస్ట్ వార్త):**
ప్రజలు సమర్పించే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.
ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నంబర్లు 188, 190, 119లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఖమ్మం నగరంలోని 32వ వార్డు బొక్కలగడ్డకు చెందిన టి.ఉమారాణి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, పీడీ హౌసింగ్‌కు నివేదిక పంపిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్‌బాబు తన వ్యవసాయ భూమికి నీరు వచ్చే పంటకాలువను కొందరు ఆక్రమించి ఫెన్సింగ్ వేయడంతో సాగునీటి సమస్య ఎదురవుతోందని ఫిర్యాదు చేశారు. దీనిపై తహసీల్దార్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మోతీనగర్‌కు చెందిన కే.వెంకటకృష్ణ తమ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరగా, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే స్పందించాలని సూచించారు. సింగరేణి మండలం బొక్కలతండాకు చెందిన ఏ.రామారావు తన ఇంటి స్థలంలో ఉన్న రెండు విద్యుత్ స్తంభాల కారణంగా గృహనిర్మాణం నిలిచిపోయిందని వివరించగా, వాటి తొలగింపుపై చర్యలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈకి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ పాలన...

# వట్టిపోతున్న క్షేత్ర పరిశీలన!

**సాంకేతికత పెరిగినా తీరని అన్నదాతల కష్టాలు**

**ఏసీ గదులకే పరిమితమవుతున్న వ్యవసాయ అధికారులు**

**పొలాల గట్లపై పర్యటనలు కరువవడంతో రైతుల ఇబ్బందులు**



**వరంగల్ /జూన్ 15(జర్నలిస్ట్ వార్త):**
సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది, సమాచార మార్పిడి వేగవంతమైంది. అవును, ఇది కాదనలేని నిజం. కానీ, అదే సాంకేతికత నెపంతో రైతాంగాన్ని క్షేత్రస్థాయిలో పరామర్శించాల్సిన బాధ్యతను అధికారులు విస్మరిస్తే అంతకంటే ఘోరం మరొకటి ఉండదు. నేడు వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరు చూస్తుంటే వాట్సాప్‌లో సమాచారం పెడితే చాలు. రైతులతో మాకేం పని? అన్నట్లుగా తయారైంది. ఏసీ గదుల్లో కూర్చొని గ్రూపుల్లో సందేశాలు పంపితే పంటలు పండుతాయా? స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌లపై సలహాలు ఇస్తే రైతుల కష్టాలు తీరుతాయా? అన్నదే నేటి మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒకప్పుడు వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించేవారు. పొలాల గట్ల వెంబడి నడుస్తూ, పంటలను స్వయంగా పరిశీలించి, తెగుళ్ల తీవ్రతను బట్టి రైతులకు అక్కడికక్కడే సలహాలు ఇచ్చేవారు. రైతుతో కలిసి నడిచే ఆ బంధం నేడు పూర్తిగా తెగిపోయింది. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వాతావరణ హెచ్చరికల సమాచారాన్ని ఒక వాట్సాప్ గ్రూపులో ఫార్వార్డ్ చేయడంతోనే తమ బాధ్యత తీరిపోయిందని అధికారులు భావిస్తున్నారు.
సాంకేతికత అనేది క్షేత్రస్థాయి పరిశీలనకు అదనపు బలం కావాలే తప్ప, దానికి ప్రత్యామ్నాయం కాలేదు. స్మార్ట్‌ఫోన్లలో పంపే పీడీఎఫ్ ప్రతులు, వాయిస్ నోట్స్ అందరు రైతులకు అర్థమవుతాయా? గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఎందరో నిరక్షరాస్యులు, వృద్ధులైన రైతులు ఉన్నారు. వారికి స్మార్ట్‌ఫోన్ వాడకం చేతకాదు, ఒకవేళ ఉన్నా నెట్‌వర్క్ సమస్యలు వేధిస్తుంటాయి. పంటకు సోకిన తెగులును ఫోటో తీసి పంపమని అధికారులు చెబుతుంటారు, ఫోటోలో కనిపించే దానికి, నేరుగా చూసే దానికి ఎంతో తేడా ఉంటుంది. క్షేత్రస్థాయికి వెళ్తేనే నేల స్వభావం, నీటి లభ్యత, స్థానిక వాతావరణ పరిస్థితులు అర్థమవుతాయి. అధికారులు గ్రామాలకు రావడం మానేయడంతో, రైతులు దళారులు, ప్రైవేటు పురుగుల మందుల దుకాణదారుల మాటలు నమ్మి అనవసరమైన మందులు చల్లి అప్పులపాలవుతున్నారు.
మరోవైపు, అధికారులు ఇచ్చే నివేదికలు కూడా వాట్సాప్ సమాచారం ఆధారంగానే తయారవుతుండటం మరింత ఆందోళనకరం. కిందిస్థాయి సిబ్బంది పంపే అసంపూర్ణ వివరాలతోనే పై అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారు. ఫలితంగా కరవు, తుపాను నష్టాల అంచనాలు తలకిందులై, రైతులకు అందాల్సిన పరిహారంలో తీవ్ర అన్యాయం జరుగుతోంది. డిజిటల్ విప్లవం రైతు ముంగిటకు చేరాలి, కానీ అది అధికారిని రైతు నుంచి దూరం చేయకూడదు. ప్రభుత్వాలు యాప్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రోత్సహించడాన్ని తప్పుబట్టలేం. కానీ, వాటితో పాటు నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి చేయాలి. అధికారులు వారంలో ఎన్ని రోజులు గ్రామాల్లో పర్యటించారు, ఎంతమంది రైతులతో ముఖాముఖి మాట్లాడారనే అంశంపై ఉన్నతాధికారుల నిరంతర నిఘా ఉండాలి. కేవలం లైక్‌లు, ఫార్వార్డ్‌లు, గ్రూపులకే పరిమితమైతే. రేపు అన్నదాతలు వ్యవసాయానికి శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికతను సమాచార వాడకంగా మాత్రమే వాడుకుంటూ, అధికారులు మళ్లీ పొలాల గట్లపైకి అడుగుపెట్టాలి. అన్నదాతకు భరోసానివ్వాలి. అప్పుడే వ్యవసాయం నిలబడుతుంది, దేశం బాగుపడుతుంది. విజ్ఞులైన పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ఈ వాట్సాప్ పాలనకు స్వస్తి పలికి, ప్రత్యక్ష సేవలకు ప్రాధాన్యమిస్తారని ఆశిద్దాం.

## వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**నర్సంపేట,/ జూన్ 15 (జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వృద్ధుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం సంఘ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి వృద్ధుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు వరంగంటి మల్లయ్య, కుమారస్వామి, చందుల కృష్ణమూర్తి, కంది నారాయణరెడ్డి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణ, బిక్షపతి, సిద్ధ కుమారస్వామి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రంథాలయ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్ ఎన్నిక.



**బయ్యారం/,జూన్ 15.(జర్నలిస్ట్ వార్త)**
బయ్యారం మండలం కొత్తపేట గ్రంథాలయ చైర్మన్ గా గట్టు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, సభ్యులుగా షేక్ ఫెరోజ్, గూడూరి విజయ్, మాచర్ల శివ, గట్టు చేతన్, బెల్లం సాయి, మహేష్, గడ్డం వేణు, తోటపల్లి ప్రవీణ్, గుగులోతు మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సురేష్, బాలకృష్ణ, శ్రీను పుల్లయ్య, రాజు, సాయి, భద్రం సతీష్, ప్రశాంత్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య.

### -సర్పంచ్ శాంతి కిషన్ నాయక్.




**బయ్యారం/,జూన్ 15.(జర్నలిస్ట్ వార్త)** బయ్యారం మండలంలో వేసవి సెలవుల అనంతరం సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. బయ్యారం బాలికల ఉన్నత పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఉపాధ్యాయులతో ఎంఈవో లక్ష్మణ్ రావుతో కలిసి పాఠశాల రి ఓపినింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ అన్నారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో లక్ష్మణ్ రావు కోరారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,,జూన్ 15.(జర్నలిస్ట్ వార్త)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

